క్లుప్తంగా

ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి



ఫిరంగిపురం: 18 ఏళ్లు నిండిన యువకులు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని తహసీల్దార్ పద్మనాభుడు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని మార్నింగ్ స్టార్ డిగ్రీ కళాశాలలో గురువారం ఓటు హక్కు, ఎలా దరఖాస్తు చేసుకోవాలి, ఓటు హక్కు వినియోగం, ఫారం 6,7,8 గురించి విద్యార్థులకు అవగాహన కలిపించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ పద్మనాభుడు మాట్లాడుతూ 17 ఏళ్లు జరుగుతున్న వారు తమ పేరు తగిన పత్రాలు అందజేసి నమోదు చేసుకోవచ్చని చెప్పారు. ఓటర్ నమోదు కోసం హెల్ప్‌లైన్ పోస్టల్ నమోదు చేసుకున్నట్లయితే సిబ్బంది ద్వారా ఓటు హక్కు కల్పించనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీఓ విలియమ్స్, ప్రిన్సిపాల్ హరినాథరెడ్డి పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతపై అవగాహన



ఫిరంగిపురం: మండలంలోని వేమవరంలోని ఎంపీపీ పాఠశాలలో నుదురుపాడు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రత, రక్తహీనతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. భోజనం చేసే ముందు తప్పనిసరిగా చేతులు శుభ్రం చేసుకోవాలని చెప్పారు. దీని ద్వారా నులిపురుగులు నివారించబడి రక్తహీనత తొలగిపోతుందని పేర్కొన్నారు. రక్తహీనత స్థాయిని బట్టి ఐరన్ పోలిక్ యాసిడ్ మాత్రలు వేసుకోవాలన్నారు. ఆకుకూరలు, క్యారెట్, బీట్‌రూట్ వంటివి తీసుకోవడం ద్వారా రక్తశాతం పెరుగుతుందని చెప్పారు. అనంతరం విద్యార్థులతో ఐరన్ మాత్రలు మింగించారు. కార్యక్రమంలో ఎంపీహెచ్ ఎ.రెహ్మాన్, హెచ్ఎం కమలమోహన్, రవి, ఆరోగ్యసిబ్బంది రాజశేఖర్, నాగలక్ష్మి, రోజా పాల్గొన్నారు.

శ్రీ మహంకాళీ అమ్మవారి దేవస్థానానికి రూ.1,11,116 విరాళం



తాడేపల్లిరూరల్: దుగ్గిరాల మండల పరిధిలోని కంఠంరాజు కొండూరు గ్రామంలోని శ్రీ మహంకాళీ అమ్మవారి దేవస్థానానికి దాతలు గురువారం రూ.1,11,116 అందజేశారు. విజయవాడకు చెందిన జయకృష్ణ, కుసుమ దంపతులు విరాళాన్ని అందించారు. దాతలను శాలువాతో సత్కరించి, అమ్మవారి చిత్రపటాన్ని ఆలయ కార్యనిర్వహణాధికారి చినవెంకటరెడ్డి బహూకరించారు.

సామూహిక సత్యనారాయణ వ్రతాలు



మంగళగిరి: నగరంలోని భార్గవపేట రామనామక్షేత్రంలో గురువారం కార్తికమాసం ఏకాదశి సందర్భంగా సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహించారు. 75 మంది దంపతులు వ్రతంలో పాల్గొని పూజలు నిర్వహించారు. దాతల సహకారంతో నిర్వహించిన వ్రతాలను అర్చకులు ఆర్.నాగరాజు శర్మ పూజలు నిర్వహించి వ్రతాలు చేయించారు. వ్రతం చేసిన భక్తులకు దాతలు ఉచితంగా పూజా ద్రవ్యాలను అందజేశారు. కార్యక్రమంలో క్షేత్రం అధ్యక్ష, కార్యదర్శులు కొల్లి శ్రీరామమూర్తి, గోలి తులసీనాగప్రసాద్, కమిటి సభ్యులు గుంటి నాగేశ్వరరావు, దామర్ల శివప్రసాదరావు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

తాడేపల్లిరూరల్: తాడేపల్లి పట్టణ పరిధిలోని జాతీయ రహదారిపై కనకదుర్గ వారధి వద్ద రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో గురువారం ముగ్గురికి గాయపడ్డారు. వివరాలు.. కనకదుర్గ వారధిపై విజయవాడ నుంచి చిలకలూరిపేట వెళుతున్న తండ్రీ కొడుకులైన సత్తియేటి పోలయ్య, శ్రీనివాసరావులను వారధి దాటిన తరువాత వెనుక నుంచి అతి వేగంగా వచ్చిన విజయవాడ రాజరాజేశ్వరిపేటకు చెందిన సోమిరెడ్డి ఏసురత్నం బైక్‌తో ఢీకొట్టడంతో ముగ్గురు గాయపడ్డారు. స్థానికుల సమాచారం మేరకు 108 సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన ముగ్గురిని విజయవాడ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

హామీల అమలు ఘనత వైఎస్ జగన్‌దే

- వైఎస్సార్ సీపీ తాడికొండ సమన్వయకర్త సురేష్‌కుమార్, నియోజకవర్గ పరిశీలకులు బ్రహ్మానందరెడ్డి



అభివృద్ధి పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్, నియోజకవర్గ పరిశీలకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి

మేడికొండూరు: ఇచ్చిన హామీలన్ని నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతోందని తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్‌కుమార్, నియోజకవర్గ పరిశీలకుడు, ప్రభుత్వ సలహాదారు బత్తుల బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని లింగంగుంట్ల పాలెంలో ఏపీకి జగన్ ఎందుకు కావాలి కార్యక్రమం గురువారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ రాష్ట్రాన్ని సంక్షేమం, అభివృద్ధి చేసే దిశగా నడుపుతున్న సీఎం వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డిని మళ్లీ గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని చెప్పారు. నేను ఉన్నాను.. నేను విన్నాను అని చెప్పిన సీఎం వై.ఎస్.జగన్ వాటిని తూచా తప్పకుండా అమలు చేశారన్నారు. చెప్పిన వాటిని కాకుండా చెప్పని వాటిని కూడా అమలు చేశారన్నారు. ప్రజల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకుని ఏది అవసరమో వాటిని అమలు చేశారని గుర్తు చేశారు. విద్య, వైద్యం, వ్యవసాయంతో పాటు, సంక్షేమ అభివృద్ధిని అమలు చేసి విద్యార్థులను మంచి భవిష్యత్తు అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్థాయికి తీర్చిదిద్ది పాఠశాలల్లో అన్ని మౌలిక వసతులు కల్పించి, ఇంగ్లిష్ మీడియం బోధన ప్రవేశపెట్టారన్నారు. 14 ఏళ్ల చంద్రబాబు పాలనలో ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. కల్లబొల్లి మాటలు చెప్పి ఓటు బ్యాంకుగా ప్రజలను వాడుకున్నారని విమర్శించారు. ప్రజల బాగోగులు చూసి వైఎస్సార్‌సీపీని, సీఎం వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డిని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ మన్నవ స్వప్నరాజేష్, గ్రామ సర్పంచి కల్లి శ్రీదేవి సాంబిరెడ్డి, మండల కన్వీనర్ తాళ్లూరి వంశీకృష్ణ, జేసీఎస్ కన్వీనర్ అబ్బాస్, పార్టీ గ్రామ అధ్యక్షుడు కిషోర్ రెడ్డి, ఎంపీడీఓ ప్రభాకర్, ఈఓపీఆర్డీ రవికుమార్ పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా సంక్షేమ ఫలాలు

పొన్నెకల్లు(తాడికొండ): కులం, మతం, ప్రాంతం, పార్టీలకతీతంగా అన్ని వర్గాలకు సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డికే దక్కుతోందని పార్టీ మండల అధ్యక్షుడు బొర్రా వెంకటేశ్వరరెడ్డి అన్నారు. వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా గురువారం తాడికొండ మండలం పొన్నెకల్లు గ్రామంలో నిర్వహించారు. సంక్షేమ పథకాల బోర్డు, పార్టీ జెండాను ఆవిష్కరించి ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ ఫలాలను వివరించారు. సచివాలయాలు వలంటీర్ వ్యవస్థ ద్వారా ఏపీలో పింఛన్‌లు, రేషన్ ఇతర సంక్షేమ పథకాలు ఇంటి వద్దకే వెళ్లి అందించడం దేశంలోనే చారిత్రాత్మకతను సంతరించుకుందన్నారు. కార్యక్రమంలో సర్పంచి నూకతోటి మేరిమ్మ, మండల జేసీఎస్ కన్వీనర్ తాళ్ల శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీపీ బండ్ల పున్నారావు, స్థానిక నాయకులు శంకర్ రెడ్డి, సీతారామిరెడ్డి, శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమానికి జగనన్నే రావాలి

తాడేపల్లిరూరల్: నగరపాలక సంస్థ పరిధిలోని అంజిరెడ్డి కాలనీలో గురువారం జగనన్న ఆంధ్రప్రదేశ్‌కు ఎందుకు కావాలి కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన పార్టీ తాడేపల్లి పట్టణ అధ్యక్షులు బుర్రముక్కు వేణుగోపాల స్వామిరెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో శాశ్వతంగా పేదలకు సంక్షేమ పథకాలు అందాలన్నా, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందాలన్నా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. కొత్తూరు 5వ సచివాలయంపరిధిలో డెప్యూటీ కమిషనర్ బిక్కిరెడ్డి శివారెడ్డితో కలసి సచివాలయ పరిధిలో మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సచివాలయం పరిధిలో ప్రభుత్వం ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధితో కూడిన డిస్‌ప్లే బోర్డును ప్రారంభించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి, తాడేపల్లి పట్టణ జేసీఎస్ కన్వీనర్ ఈదులమూడి డేవిడ్ రాజు, సచివాలయ కన్వీనర్ తాళ్లూరి ప్రభాత్‌కుమార్, డి.మల్లికార్జునరెడ్డి, దార్ల హేమ పద్మజ, నాయకులు కళ్ళం రాజశేఖర్‌రెడ్డి, రైతు విభాగ కన్వీనర్ బందాపూర్ రుక్మాంగరెడ్డి, మైనార్టీ నాయకులు సయ్యద్ రసూల్, మొద్దు మహేష్, బొమ్మిరెడ్డి అశోక్, కటికల ఉష, పల్లప్రోలు దుర్గాదేవిపాల్గొన్నారు.

దుగ్గిరాల మండల పరిధిలో....

దుగ్గిరాల మండల పరిధిలోని పెదకొండూరులో గురువారం ఆంధ్రప్రదేశ్‌కు జగనన్న ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ డి.సంతోషరూపవాణి, జెడ్పీటీసీ సభ్యురాలు మేకతోటి అరుణ హాజరయ్యారు. పెదకొండూరు సచివాలయ పరిధిలో ప్రజలకు అందజేసిన సంక్షేమ పథకాల బోర్డును ఈఓపీఆర్డీ శ్రీనివాసరావు, సర్పంచి మేదర సౌజన్య, ఎంపీటీసీ సభ్యులు కొండూరు సుమన్‌లతో కలసి ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో వైఎస్సార్ సీపీ జెండా ఆవిష్కరించారు. దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ఎస్. రత్నం, కె.శేషయ్య, చంటి, కిషోర్ పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి సంక్షేమం చేరువ..

మందడం(తాడికొండ): గత ప్రభుత్వాలకు భిన్నంగా ఏపీలో ప్రతి కుటుంబానికి సంక్షేమం, అభివృద్ధిని చేరువ చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిదే అని వైఎస్సార్ సీపీ తుళ్ళూరు మండల నాయకులు కొప్పుల శేషగిరిరావు అన్నారు. వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా మందడం -1 సచివాలయంలో సంక్షేమ పథకాల పోస్టరును ఆవిష్కరించిన అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా అన్ని వర్గాలకు సంక్షేమం అందించడమే లక్ష్యంగా ఏపీలో పాలన అందించిన సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని మరో 30 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చూసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో మందడం సొసైటీ అధ్యక్షుడు ఆలూరి పెద్ద శ్రీనివాసరావు, పార్టీ గ్రామ అధ్యక్షుడు ఆలూరి చిన్న శ్రీనివాసరావు, నాయకులు గద్దం జయరావు, రామారావు పాల్గొన్నారు.



పొన్నెకల్లు-2 సచివాలయంలో సంక్షేమ పథకాల బోర్డు ఆవిష్కరిస్తున్న నాయకులు



తాడేపల్లిలో అంజిరెడ్డి కాలనీలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



తుళ్లూరు మండలం మందడం సచివాలయం-1లో సంక్షేమ పథకాల పోస్టరును ఆవిష్కరిస్తున్న నాయకులు

నాలుగేళ్లలో పూర్తి స్థాయిలో అభివృద్ధి చేశాం

- ఎమ్మెల్యే ఆర్కే, ఎమ్మెల్సీ మురుగుడు
- ఇప్పటం గ్రామంలో అభివృద్ధి పనుల పరిశీలన

తాడేపల్లిరూరల్: ఇప్పటంలో గత 50 సంవత్సరాల్లో చేయని అభివృద్ధిని ఐదేళ్లలో చేసి చూపించామని, ఎవరు ఎన్ని రాజకీయాలు చేసినా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నారని, ఆ దిశగానే మంగళగిరి నియోజకవర్గంలో అన్ని ప్రాంతాలను మునుపెన్నడూ లేని విధంగా అభివృద్ధి చేశామని ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి అన్నారు. గురువారం నగరపాలక సంస్థ పరిధిలోని ఇప్పటంలో చేపట్టిన అభివృద్ధి పనులు, చేయాల్సిన అభివృద్ధి పనులను ఎంటీఎంసీ కమిషనర్ నిర్మల్ కుమార్‌తో కలసి పరిశీలించారు. ఎమ్మెల్సీ మురుగుడు, ఎమ్మెల్యే ఆర్కే మాట్లాడుతూ మంగళగిరి నియోజకవర్గంలో ముఖ్యంగా నగరపాలక సంస్థ పరిధిలో ప్రభుత్వానికి సంబంధించిన రహదారులు ఎంత వరకు ఉన్నాయో సర్వే చేయించి ఆక్రమణలు తొలగించి అభివృద్ధి చేస్తున్నట్లు వివరించారు. ఈ క్రమంలో అర్హులైన వారి నివాసాలు తొలగిస్తే వారికి ఇళ్ల స్థలాన్ని కేటాయించి జగనన్న హౌసింగ్ స్కీమ్ కింద ఇళ్లు కట్టుకోవడానికి నగదు కూడా అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటానికి దాదాపుగా 10 నుంచి 11 కోట్ల రూపాయలు ఖర్చు చేశామని, ప్రతిపక్షాలు విమర్శిస్తున్నట్లు ఇప్పటంలో ఒక్క ఇల్లు కూడా తొలగించలేదని, ప్రభుత్వ స్థలంలో నిర్మించిన ప్రహరీ గోడలను, ఇతర నిర్మాణాలను తొలగించినట్లు వివరించారు. కానీ ప్రతిపక్ష నాయకులు ఇక్కడ ఉన్న ప్రజలను రెచ్చగొట్టి కోర్టును ఆశ్రయించారని, ఇప్పటం రోడ్డు అభివృద్ధి చెందిన తరువాత వారు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో డి.ఇ. కృష్ణారెడ్డి, వైఎస్సార్ సీపీ రూరల్, పట్టణ అధ్యక్షులు మున్నంగి వివేకానంద రెడ్డి, బుర్రముక్కు వేణుగోపాల స్వామిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదులమూడి డేవిడ్ రాజు, బీసీ సెల్ జిల్లా నాయకులు కత్తిక రాఘవరావు, ఇప్పటం పార్టీ అధ్యక్షులు లచ్చి వెంకటేశ్వర్లు, నాయకులు శ్రీనివాసరెడ్డి బ్రహ్మారెడ్డి, లచ్చి తులసీ దాస్, అమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, గాజుల నగేష్, వీరంకి హరిబాబు గౌడ్ పాల్గొన్నారు.

నియమిత వేళల్లో తాగునీటి సరఫరా చేయాలి

మంగళగిరి: నగరంలో ప్రతి ఇంటికీ నియమిత వేళల్లో తాగునీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి(ఆర్కే) సూచించారు. గురువారం నగరంలోని కార్పొరేషన్ కార్యాలయంలో ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావుతో కలసి ఎమినిటీ సెక్రటరీలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆర్కే మాట్లాడుతూ పెరుగుతున్న నగర జనాభాను దృష్టిలో ఉంచుకుని రానున్న వేసవిలో తాగునీటి సరఫరా కొరకు ఇప్పటి నుంచే సమ్మర్ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలన్నారు. ఇప్పటికే నగరంలో తాగునీటి పైపులైను నిర్మాణ పనులు పూర్తి చేయడం జరిగిందని చెప్పారు. నీటి సరఫరా టైమింగ్ షెడ్యూల్‌ను కచ్చితంగా అమలు చేయాలని కోరారు. సమావేశంలో నగరపాలక సంస్థ కమిషనర్ నిర్మల్ కుమార్, డీఈ కృష్ణారెడ్డి పాల్గొన్నారు.



ఇప్పటంలో పూర్తయిన రహదారులను ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావుతో కలసి పరిశీలిస్తున్న మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి

పూర్వ విద్యార్థుల కృషి అభినందనీయం

గుంటూరు మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ టీటీకే రెడ్డి

గుంటూరు మెడికల్: గుంటూరు వైద్య కళాశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థుల కృషి అభినందనీయమని ప్రిన్సిపాల్ డాక్టర్ టి.టి.కె.రెడ్డి అన్నారు. కళాశాల 1998 బ్యాచ్ విద్యార్థులు రూ. 20 లక్షలతో మైక్రోబయాలజీ లెక్చర్ గ్యాలరీని ఆధునీకరించి, స్మార్ట్ బోర్డు ఏర్పాటు చేశారు. ప్రిన్సిపాల్ డాక్టర్ టి.టి.కె.రెడ్డి గురువారం వాటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కళాశాల పూర్వ వైద్య విద్యార్థులు జింఖానా పేరుతో మాతృ సంస్థ అభివృద్ధికి చేస్తున్న సేవ దేశవ్యాప్తంగా అందరి ప్రశంసలు పొందిందని తెలిపారు. లెక్చర్ గ్యాలరీని ఆధునీకరణ, స్మార్ట్ బోర్డు ఏర్పాటుకు సహకరించిన పూర్వ వైద్య విద్యార్థులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మైక్రోబయాలజీ విభాగాధిపతి డాక్టర్ పరమేశ్వరి, 1998 బ్యాచ్ పూర్వ వైద్య విద్యార్థులు డాక్టర్ సుబ్బారావు, డాక్టర్ శరత్‌చంద్ర, డాక్టర్ శివరామిరెడ్డి, డాక్టర్ రామోహన్ రావు, డాక్టర్ జ్యోతి పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిద్దాం

తాడేపల్లిరూరల్: కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిద్దామని గుంటూరు జిల్లా రైతు సంఘం అధ్యక్షులు జొన్నా శివశంకరరావు అన్నారు. ఎంటీఎంసీ పరిధిలోని కొలనుకొండలో రైతు సంఘం నాయకులతో కలసి మహాధర్నా కరపత్రాలను గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జొన్నా శివశంకరరావు మాట్లాడుతూ కర్షక, కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకంగా ఈనెల 27, 28 తేదీల్లో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాల సమన్వయ సమితి ఆధ్వర్యంలో జరిగే మహా ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక, కర్షక ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తోందని అన్నారు. వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసేందుకు మోదీ ప్రభుత్వం పూనుకుందని ఆరోపించారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను, నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చి కార్మికుల పొట్ట కొట్టిందని ఆయన విమర్శించారు. ఉపాధి హామీ పని దినాలను 200 రోజులు చేసి కనీస వేతనం రూ.600 నిర్ణయించి, ఉపాధి కలిపించాలనే తదితర డిమాండ్లతో ఈనెల 27వ తేదీ విజయవాడలో జరిగే కర్షక, కార్మిక మహాధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం తాడేపల్లి మండల నాయకులు దొంతిరెడ్డి వెంకటరెడ్డి, కాట్రగడ్డ శివరామకృష్ణయ్య, కాట్రగడ్డ శివన్నారాయణ, కొడవటి రమేష్, దాసరి రమేష్, సాంబయ్య పాల్గొన్నారు.



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న గుంటూరు జిల్లా రైతు సంఘం అధ్యక్షులు జొన్నా శివశంకరరావు తదితరులు

రబీలో ప్రత్యామ్నాయ పంటలు వేయండి

తాడేపల్లిరూరల్: రైతులు రబీ సీజన్‌లో ప్రత్యామ్నాయ పంటలు వేయాలని మంగళగిరి సహాయ వ్యవసాయ సంచాలకులు గాయం శ్రీనివాసరెడ్డి, తాడేపల్లి మండల వ్యవసాయ అధికారి ఎ.శ్రీనివాసులు సూచించారు. గురువారం ఎంటీఎంసీ పరిధిలోని చిర్రావూరు రైతు భరోసా కేంద్రంలో రైతుల కోసం ప్రత్యేక గ్రామ స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. వ్యవసాయాధికారులు మాట్లాడుతూ రబీ సీజన్‌లో కాలువల ద్వారా నీరు విడుదల లేని దృష్ట్యా మొక్కజొన్న, జొన్న పంటలకు బదులుగా మినుము, పెసర, శనగ పంటలు సాగు చేసుకోవాలని సూచించారు. అనంతరం రైతులకు మినుము, పెసర విత్తనాలను అందజేశారు.

దుగ్గిరాలలో మండలంలో....

దుగ్గిరాల మండల పరిధిలోని రైతు భరోసా కేంద్రాలలో గురువారం వ్యవసాయ సలహా మండలి సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి వ్యవసాయ అధికారి పి.శిరీష విచ్చేసి రైతులతో మాట్లాడుతూ రబీ సమయంలో రెండో పంటకు నీరు తక్కువగా ఉన్నందున రైతులు పెసర, మినుము పంటలను సాగు చేయాలని సూచించారు. సమావేశంలో ఏఈఓ ఎ.రమేష్ పాల్గొన్నారు.

గుండె ఆరోగ్యంపై జాగ్రత్తలు అవసరం

కేఎల్‌యూ ప్రిన్సిపాల్ డాక్టర్ చక్రవర్తి

తాడేపల్లిరూరల్ : ప్రతి ఒక్కరూ గుండె ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలని కేఎల్ యూనివర్సిటీ ప్రిన్సిపాల్ డాక్టర్ జి.చక్రవర్తి అన్నారు. తాడేపల్లి రూరల్‌పరిధిలోని వడ్డేశ్వరం కేఎల్‌యూ ఫార్మసీ కళాశాల, ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఆకస్మాత్తుగా గుండెపోటుకు గురైతే ఎలాంటి జాగ్రత్త చర్యలు తీసుకోవాలనే అంశంపై కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా మణిపాల్ వైద్యులు శ్రీనివాసన్ మాట్లాడుతూ గుండెపోటు వచ్చిన సమయంలో రోగికి సీపీఆర్ చేసే విధానంపై విద్యార్థులకు, అధ్యాపకులకు అవగాహన కల్పించారు. జీవనశైలిలో మార్పులు, కొవ్వు కలిగిన ఆహార పదార్థాలు తీసుకోవడం, శారీరక శ్రమ లేకపోవడం వంటి పలు కారణాల వలన ఊబకాయంతో పలువురు ఆకస్మాత్తుగా గుండెపోటుకు గురవుతున్నారని అన్నారు. కార్యక్రమంలో వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్థసారథి వర్మ, ప్రొ వైస్ చాన్సలర్లు డాక్టర్ ఏవీఎస్ ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకటరామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఆర్.సుప్రియ, విద్యార్థి సంక్షేమ విభాగాధిపతి డాక్టర్ సిహెచ్.హనుమంతరావు, ప్రొఫెసర్ డాక్టర్ ఆర్.సుభాకర్ రాజు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ పి.శ్రీకాంత్ రెడ్డి, అధ్యాపకురాలు జి.హరిత, పి.సురేష్, జి.చంద్రశేఖర్ పాల్గొన్నారు.



విద్యార్థులకు సీపీఆర్ చేసే విధానాన్ని వివరిస్తున్న మణిపాల్ ఆస్పత్రి వైద్యులు శ్రీనివాసన్ తదితరులు

శివాలయంలో ప్రత్యేక పూజలు

మంగళగిరి: నగరంలోని గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి ఆలయం(శివాలయం)లో స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం కార్తిక మాసం ఏకాదశి సందర్భంగా స్వామి వారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమివ్వగా భక్తులు పెద్ద సంఖ్యలో స్వామి వారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్‌పర్సన్ నేరెళ్ళ లక్ష్మీరాధిక ఆలయంలో భక్తులకు ఏర్పాట్లును పర్యవేక్షించగా ఆలయ ప్రధాన అర్చకులు తెలకపల్లి మహేష్ శర్మ స్వామికి పూజలు నిర్వహించారు.

వైఎస్సార్ షాదీ తోఫా హర్షణీయం

తాడేపల్లిరూరల్: పేద ఎస్సీ, ఎస్టీ, బీసీలకు వైఎస్సార్ కల్యాణమస్తు, పేద ముస్లిం మైనార్టీల కుటుంబాల్లోకి ఆడపిల్లలకు వైఎస్సార్ షాదీ తోఫా నిధులను ఆంధ్రప్రదేశ్‌ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి విడుదల చేయడం హర్షణీయమని వైఎస్సార్ సీపీ మైనార్టీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సుభాని గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. షాదీ తోఫా జూలై- సెప్టెంబర్ 2023 త్రైమాసికంలో వివాహం చేసుకున్న అర్హులైన 10511 జంటలకు వైఎస్సార్ కళ్యాణ మస్తు, వైఎస్సార్ షాదీ తోఫా కింద రూ. 81.64 కోట్లు ఆర్థిక సహాయం విడుదల చేయడంపై హర్షం తెలిపారు.

ఎమ్మెల్యే ఆర్థిక సహాయం

తాడేపల్లిరూరల్: దుగ్గిరాల మండల పరిధిలో మృతి చెందిన వ్యక్తులకు మంగళగిరి శాసనసభ్యులు ఆళ్ల రామకృష్ణారెడ్డి అందించిన ఆర్థిక సహాయాన్ని వైఎస్సార్ సీపీ నాయకులు గురువారం అందజేశారు. చిలువూరు ఎస్సీ కాలనీకి చెందిన చిలువూరు బాలశౌరి అనారోగ్యంతో మృతి చెందగా ఆ కుటుంబానికి వైఎస్సార్ సీపీ గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు వి.రజనీ కాంత్ రూ.10 వేలు అందించారు. ఈమని గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన మృతురాలి కుటుంబ సభ్యులకు వైఎస్సార్‌సీపీ నాయకులు పిల్లి ధర్మరత్నం ఎమ్మెల్యే ప్రకటించిన ఆర్థిక సహాయాన్ని పదివేల రూపాయలను అందించారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు ఎన్.ఏసుపాదం, జె.లోకేష్, కె.మరియదాసు, పోకూరి మోహనరావు, ఎస్.భాస్కర్, శంకర్, ఉదయ రాజు పాల్గొన్నారు.

దాసాంజేయస్వామి దేవస్థానంలో ప్రతిష్టా మహోత్సవం

తాడేపల్లిరూరల్: నగరపాలకసంస్థ పరిధిలోని తాడేపల్లి కొత్తూరు మారుతీనగర్‌లోని దాసాంజనేయస్వామి దేవస్థానంలో గురువారం ఒంటి విగ్రహ ప్రతిష్టా మహోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో అర్చకులు జొన్నవిత్తుల శ్రీనివాస శర్మ, అవ్వారు దివ్యాచార్యులు పాల్గొన్నారు.


రేషన్ పంపిణీలో అక్రమాలపై చట్టపరమైన చర్యలు

కొల్లిపర: రేషన్ సరుకులు పంపిణీలో అక్రమాలు జరిగితే చట్టపరమైన చర్యలు తీసుకోవటం జరుగుతుందని తహసీల్దార్ జి.నాంచారయ్య ఎండీయూ ఆపరేటర్లను, రేషన్ షాపు డీలర్లలను హెచ్చరించారు. గురువారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో ఎండీయూ ఆపరేటర్లు, రేషన్ షాపు డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ మొబైల్ డిస్పెన్సింగ్ యూనిట్ల ద్వారా ఇంటింటి సరఫరా ఖచ్చితంగా జరగాలన్నారు. రేషన్ సరుకులు అందలేదని లబ్ధిదారుల వద్ద నుంచి ఫిర్యాదులు వస్తే వెంటనే చర్యలు తీసుకుకోవటం జరుగుతుందన్నారు. సమావేశంలో సివిల్ సప్లయీస్ డిప్యూటీ తహసీల్దార్ జీవీఎస్ఎన్ మూర్తి, ఆర్ఐ శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

రైతులు అపరాలు సాగు చేసుకోవాలి

తాడికొండ: సాగర్‌కు నీటి విడుదల రబీ సీజన్‌కు సాధ్యం కాని దృష్ట్యా జిల్లా కలెక్టర్ సూచనల మేరకు ఈ ఏడాది రైతులు అపరాల పంటలను సాగు చేసుకోవాలని తుళ్లూరు మండల వ్యవసాయాధికారి శ్రీ రంజని తెలిపారు. రైతు భరోసా కేంద్రాలలో ప్రత్యేక వ్యవసాయ సలహా మండలి సమావేశాలు గురువారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ తక్కువ నీటి వనరుల లభ్యత కారణంగా రబీలో వరి, మొక్కజొన్న, జొన్న పంటలకు బదులుగా అపరాల పంటలైన మినుము, పెసర, శనగ, కంది పంటలు సాగు చేసుకోవాలని సూచించారు.

వీఎస్సార్ కళాశాలలో ఫుడ్ ఫెస్టివల్



తెనాలిఅర్బన్: వీఎస్సార్ అండ్ ఎన్వీఆర్ కళాశాలలో గురువారం నిర్వహించిన ఫుడ్ ఫెస్టివల్‌ను మున్సిపల్ ఆరోగ్యాధికారి డాక్టర్ కె.హెలెన్ నిర్మల ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంచి పోషక విలువలు ఉన్న ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. అనంతరం వంటలను పరిశీలించారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ నన్నపనేని సుధాకర్, ప్రిన్సిపల్ డాక్టర్ కె.రవీంద్రనాథ్, అధ్యాపకులు ఎం.స్వర్ణకుమారి, డాక్టర్ నన్నపనేని సుగుణ, బి.రవి తదితరులు పాల్గొన్నారు.